అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు : కందాళ

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30 : ముఖ్య మంత్రి కేసీఆర్ఎస్ నాయకత్వంలో అన్ని వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషి జరుగుతున్నదని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. మండల కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శనివారం పంపిణి చేసి మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన కల్యాణలక్ష్మి, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు తదితర పథకాలు దేశంలో ఆదర్శంగా నిలిచినట్లు చెప్పారు. ప్రభుత్వ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అన్ని వర్గాలకు అందుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్, తిరుమలాయపాలెం సొసైటీ చైర్మన్ చావా వేణు, సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, తహసీల్దారు రాంప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందాళ

భక్తులకు మెరుగైన సేవలు అందించాలి

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 30: తీర్థాల దేవాలయానికి దశాబ్దాల చరిత్ర ఉన్నదని, దేవాలయానికి వచ్చే భక్తులకు నూతన పాలకమండలి సభ్యులు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని ఎమ్మెల్యే కందాళ అన్నారు. శనివారం జరిగిన తీర్థాల సంగమేశ్వరస్వామి ఆలయం నూతన పాలకమండలి ప్రమాణస్వీకారంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. తొలుత దేవాదాయశాఖ అధికారి సమత నూతన చైర్మన్ భూక్యా రామానాయక్, పాలకమండలి సభ్యులు ఉండేటి వెంకన్న, కాంపాటి రాజా, బట్టి కన్నయ్య, తన్నీరు అప్పారావు, బొడ్డు పావని, గూడ ఉపేందర్‌లచే ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమ, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, సొసైటీ చైర్మన్ లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్‌లు బాలునాయక్, కళ్లెం వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బెల్లం వేణుగోపాల్, అక్కినపల్లి వెంకన్న, ముత్యం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

నూతన పాలకమండలి ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే కందాళ

సభ్యులచే ప్రమాణస్వీకారం చేయిస్తున్న అధికారి, పాల్గొన్న ఎమ్మెల్యే

సీజనల్ వ్యాధులపై అవగాహన ఉండాలి

మధిరరూరల్, సెప్టెంబర్ 30: గ్రామంలోని ఎస్సీకాలనీ అంగన్‌వాడీ కేంద్రం ప్రాంగణంలో ఇల్లూరు గ్రామపంచాయతీ, ఆరోగ్య అవగాహన కమిటీ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కోట రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి సైదులు, ఎస్.కే.ఖాసీంబీ, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జమలాపురంలో ప్రత్యేక పూజలు

అన్నదానానికి విరాళం చెక్కు అందిస్తున్న దాత

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 30: జమలాపురం వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో సర్వాంగాభిషేకం జరిపారు. బీమవరం గ్రామానిక చెందిన వేమిరెడ్డి నారాయణరెడ్డి, వరలక్ష్మి దంపతుల కుమారుడు వెంకటరెడ్డి, రాధిక భక్తుల అన్నప్రసాదం వితరణకు రూ.30 లక్షల చెక్కును విరాళంగా కార్యనిర్వహణాధికారి అందజేశారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, విజయకుమారి, ఉప్పల విజయ దేవశర్మ, మురళీమోహనశర్మ, శేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

మధిరరూరల్, సెప్టెంబర్ 30: మాటూరుపేట గ్రామంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు నిధుల నుంచి రూ.30 లక్షల వ్యయంతో గ్రామంలో నిర్మించనున్న సీసీ రోడ్డుకు బీఆర్ఎస్ నాయకులు శనివారం శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. కార్యక్రమంలో నాయకులు రావూరి శ్రీనివాసరావు, బొల్లెద్దు వెంకయ్య, సుందర్‌రావు, ముదిగొండ వెంకటనర్సయ్య, ధనిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

బోనకల్లు, సెప్టెంబర్ 30: జానకీపురం మాజీసర్పంచ్ యన్నబోయిన నరసింహారావు ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని ముదిరాజ్ జిల్లా కమిటీ సభ్యులు శనివారం పరామర్శించి డాక్టర్ శీలం పాపారావు ఆధ్వర్యంలో వారి కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పతానపు వెంకటేశ్వర్లు, కొప్పెర వెంకటనర్సయ్య, జానకీరామయ్య, గణపారపు వెంకటేశ్వర్లు, రెడ్డిబోయిన ఉద్దండు, పిట్టల నాగేశ్వరరావు, గోగుల కృష్ణయ్య, తిరుపతిరావు, సైదులు, యన్నబోయిన నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న ముదిరాజ్ జిల్లా కమిటీ సభ్యులు

రజకులకు ప్రాధాన్యమివ్వాలి

- కాకరవాయిలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ
- హాజరైన జాతీయ రాష్ట్ర రజక సంఘ నాయకులు

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30 : రజకులకు ప్రభుత్వాలు, పార్టీలు రాజకీయ ఆర్థిక, సామాజికంగా ప్రాధాన్యమివ్వాలని రజక సంఘాల జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు అన్నారు. మండలంలోని కాకరవాయిలో వీరవనిత చాకలి(చిట్యాల) ఐలమ్మ విగ్రహాన్ని కాకరవాయి యూత్ ఆధ్వర్యంలో ఐలమ్మ మనవడు రామచంద్రయ్య, ముదిమనవడు సంపత్ శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన వివిధ పార్టీలు సీట్లు కల్పించాలని, రాష్ట్ర మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టాలని కోరారు. చాకలి ఐలమ్మ యూత్ కాకరవాయి అధ్యక్షుడు అసిస్టెంట్ ప్రొఫెసర్ కొత్తపల్లి రాములు అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు అనీల్‌కుమార్, సుంకెట పోసెట్టి, నిమ్మల శ్రీనివాస్, కొత్తపల్లి శివకుమార్, కళ్లేటపల్లి వెంకట్, రేగళ్ల సీతారాములు, గోపి, మోరపాక నాగయ్య, పసలాది సత్యనారాయణ, ముత్తయ్య, కొత్తపల్లి వెంకన్న, శ్రీనివాస్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రజక సంఘాల నాయకులు

నేడు ఉచిత వైద్యశిబిరం

నేలకొండపల్లి, సెప్టెంబర్ 30: చెరువు మాదారంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు భక్త రామదాసు సర్వీసు సొసైటీ బాధ్యులు పాలడగు పూర్ణచంద్రప్రసాద్, యలమద్ది లెనిన్, తెల్లగొర్ల చిన్న లింగస్వామి తెలిపారు.

నేడు రుద్రాభిషేకం

నేలకొండపల్లి, సెప్టెంబర్ 30: స్థానిక సత్యసాయిబాబా మందిరంలో ఆదివారం స్వామి వారి శతజయంతి ఉత్సవంలో భాగంగా మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు రుద్రాభిషేకం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

MOHAMMADIYA INSTITUTIONS, Arempula, KHAMMAM.
Pharm.D, B.Pharm, M.Pharm, B.Ed. SEATS AVAILABLE
9848090091, 9989788088

ఆలయాల నిర్మాణాలకు ఎమ్మెల్యే కందాళ విరాళం

కూసుమంచి రూరల్, సెప్టెంబర్ 30: భగత్ వీడు, భగత్‌వీడు తండా గ్రామాల్లో నిర్మించనున్న సవార్ లచ్చమ్మ తల్లి, ఆంజనేయస్వామి ఆలయాలకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి విరాళాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట డీసీసీబీ డైరక్టర్ ఇంటూరి శేఖర్‌రావు, ఆత్మ చైర్మన్ ఆర్. బాలకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య తదితరులు ఉన్నారు.

ఆర్గానిక్ ఎరువులు వినియోగించాలి

కూసుమంచి రూరల్, సెప్టెంబర్ 30: రైతులు తమ పంటల సాగులో ఆర్గానిక్ ఎరువులు వినియోగించి, అధిక దిగుబడులు సాధించాలని సహస్ర ఆర్గానిక్ ఉత్పత్తుల సంస్థ జోనల్ మేనేజర్ స్వరూప్‌రెడ్డి అన్నారు. జుజ్జల్‌రావుపేటలో శనివారం జరిగిన రైతు సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏరియా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మిర్చిలో చీడపీడలు నివారించాలి

మిర్చితోటను పరిశీలిస్తున్న ఏవో వాణి

కూసుమంచి రూరల్, సెప్టెంబర్ 30: మిర్చి తోటలకు సోకుతున్న తెల్లదోమ, పేనుబంక, ఆకుముడుత (జెమిని వైరస్) నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి ఆర్.వాణి సూచించారు. చేగొమ్మలో సాగుచేసిన మిర్చితోటలకు శనివారం పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈవో కిరణ్మయి, రైతులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

ముదిగొండ, సెప్టెంబర్ 30 : మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం సాదా సీదా జరిగింది. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు శాఖల అధికారులు 90 రోజుల ప్రగతి నివేదికను సభ ముందు ఉంచారు. పలువురు ప్రజాప్రతినిధులు అధికారులను ప్రశ్నలు అడుగగా సామాధానాలిచ్చారు. ఎంపీపీ సామినేని హరిప్రసాద్ మాట్లాడూతూ త్వరలోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుండడంతో కొద్దికాలం కీలకంగా పనిచేయాలని, పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 30: తక్కెళ్లపాడుకు చెందిన కాకాని వెంకయ్య శనివారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని బీఆర్ఎస్ నాయకులు సందర్శించి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, కూరపాటి నాగేశ్వరరావు, అప్పారావు, విజయబాబు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★Iconic Infra హైదరాబాద్ HMDA & DTCP లే అవుట్‌లో ప్లాట్లు విజయవాడ హైవే చౌటుప్పల్, సాగర్ హైవే యాచారం, శ్రీశైలం హైవేలలో. ఫోన్: 9154102338.
NT-310375

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ॥గ॥ల ప్లాట్స్, గ॥ 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

★ఖమ్మం, చిల్లకల్లు వంటి పట్టణాలకు చేరువలో వేగంగా అభివృద్ధి చెందుతున్న వత్సవాయి మండల కేంద్రంలో గల మా వెంచర్‌లో 100 గజాల ఇండ్ల స్థలం కేవలం : 4,50,000/- మాత్రమే, సంప్ర : 9030644798
KMM-

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310339

WANTED REPORTERS

★Wanted Reporters in Each Mandal all the Districts (Minimum 3 Months Experience Required), immediate appointment @ SWATHI NEWS, Secunderabad. Ph: 7997733373
NT-318380-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.